ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం 24 జూన్, 2024 | పేజీలు : 5

## ఏరియా ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదివారం వైద్యాధికారులతో కలిసి పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పూర్తిగా శుభ్రపరిచి ఆసుపత్రికి వచ్చే రోగులకు వారి వెంట వచ్చే సహాయకులకు విశ్రాంతి తీసుకునే విధంగా ఉండేలా చెట్లను, బల్లలను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా రోగుల కోసం తయారు చేసే భోజనాలను పరిశీలించారు. ఏరియా ఆసుపత్రి అంటే సొంత ఇల్లు ఎలా ఉంటుందో అంత శుభ్రంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ సమరథ్ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో కేస రవి, నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్ల పేరుతో వేలల్లో వసూళ్లు

### ప్రైవేట్ దోపిడీ
### ప్రభుత్వ నిబంధనలకు పాతర
### పట్టించుకోని విద్యాశాఖ అధికారులు




**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల దోపిడికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపార రంగంగా మార్చి అందినకాడికి దోచుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలకు పాతరేసి అడ్మిషన్ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేల రూపాయల వసూళ్లు చేస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 248 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో దాదాపు లక్షకు పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు ప్రభుత్వ విద్య కన్నా ప్రైవేట్ విద్య వైపే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. తమ తహతకు మించి ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలు అడిగినంత ఫీజులను చెల్లిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన నిర్వహకులు దోపిడికి తెరలేపారు. పిల్లలకు అందిస్తున్న బోధన ఫీజు విషయం పక్కనపెడితే అడ్మిషన్ల పేరుతో వేల రూపాయలను ముక్కుపిండి వసూళ్లు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలల్లో నూతనంగా చేరిక అయ్యే ఏ విద్యార్థి కూడా ఒక్క రూపాయి కూడా అడ్మిషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. కాని దీనికి విరుద్ధంగా ఒక్కోక్క అడ్మిషన్‌కు రూ. 3వేల నుండి 5వేల వరకు వసూళ్లు చేస్తున్నారు. ఈ దోపిడి సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటిల పరిధిలో ఎక్కువగా ఉంది. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉన్న పాఠశాల్లలో ప్రధానంగా మూడు విద్యాసంస్థల యాజమాన్యాలు చదువు అంతంత మాత్రమే అందిస్తున్నా ఫీజులు మాత్రం కార్పోరేట్‌కు ధీటుగా వసూళ్లు చేస్తూ తమ విద్యాసంస్థలను ప్రతి విద్యా సంవత్సరం విస్తరిస్తున్నారు.

**అనుమతులు ఒకచోట.. బోధన మరోచోట**

సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలు ప్రభుత్వం నుండి అనుమతులు ఒక చోట తీసుకోని విద్యార్థులకు బోధన మాత్రం మరో చోట చెబుతున్నారు. ప్రభుత్వం నుండి పాఠశాల అనుమతి ఒకటి ఉండగా అదనంగా రెండు నుండి ఐదు బ్రాంచీల వరకు నిర్వహిస్తున్నారు. నిబంధనలకు విరుద్దంగా కళ్ల ఎదుటే ప్రైవేట్ పాఠశాలల

మిగతా 5లో..

### కాంగ్రెస్‌లో చేరిన
## పాల సంఘం డైరెక్టర్లు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ మండలం పెద్ద సూరారం గ్రామానికి చెందిన పాల సంఘం డైరెక్టర్లు కోట్ల కరుణాకర్ రెడ్డి, కోట్ల లక్ష్మారెడ్డి ఎర్రమాద నర్సిరెడ్డిలు ఆదివారం నల్లగొండలో రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.
నూతనంగా పార్టీలో చేరిన వారికి మంత్రి కోమటిరెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి గిరి, ఎంపిటిసి పెండెం పాండు, ఎర్రమాద రత్నా రెడ్డి, వల్లపు కరుణాకర్ రెడ్డి, రామలింగం, ఎర్రమాద మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

### ఎఐఎస్ఎఫ్ శిక్షణా తరగతులను
## జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి విధ్యా , వైజ్ఞానిక , రాజకీయ శిక్షణ తరగతులు ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండ పట్టణంలో శిక్షణ తరగతుల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25,26,27 తేదీల్లో కరీంనగర్ లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తి విస్మరిస్తూ విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆయన విమర్శించారు. కేంద్రంలోని బిజెపి జాతీయ నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యను కార్పొరేటికరణ, కాషాయీకరణ, చేయడానికి ఈ జాతీయ నూతన విద్యా విధానం తీసుకొచ్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ విభజన హామీల్లో తెలంగాణకు రావలసిన నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయలు, ఐఐటి ఐఎం లాంటి అనేక అనేక విద్యాసంస్థలు తెలంగాణ కేటాయించకుండా తెలంగాణ విద్యార్థుల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం కక్షపూరితాంగ వ్యవహరిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నరేష్, మహేష్, తరుణ్, రవి,శరత్ పాల్గొన్నారు.



# బొడ్రాయికి పూజలు



ప్రజాపక్షం/రామన్నపేట: వర్షాలు సమృద్ధిగా పడాలని కోరుతూ మండలంలోని ఉత్తటూరు గ్రామంలో ఆదివారం గ్రామ మహిళలు, ప్రజలు బొడ్రాయికి బిందెలతో జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జెట్టి బాలమల్లయ్య మాట్లాడుతూ వానాకాలం ప్రారంభమై నెల రోజులు కావొస్తుందని రైతులు ఒకట్రెండు సార్లు పడిన చిన్నపాటి వర్షానికి దుక్కులు దున్ని పత్తి విత్తనాలు విత్తారని, మరికొందరు రైతులు వరినార్లు పోసుకున్నారని వర్షాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారని, వర్షాలు సమృద్ధిగా పడాలని గ్రామ బొడ్రాయికి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో కోళ్ల స్వామి, పోతుల మచ్చగిరి, చెరుకు సైదులు, జంగిలి నరసింహ, రైతులు, కూలీలు పాల్గొన్నారు.

# వర్తక వ్యాపారి సంఘం అధ్యక్షునిగా కన్నెకంటి



ప్రజాపక్షం/రామన్నపేట: పట్టణంలోని మల్లికార్జున ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన వర్తక వ్యాపారుల సమావేశంలో పట్టణానికి చెందిన వివిధ వ్యాపారస్థులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పట్టణ వ్యాపార సంఘం అధ్యక్షునిగా కన్నెకంటి వెంకటేశ్వరరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా ఎం.ఏ.వాహిద్, ఉపాధ్యక్షులుగా వనం భిక్షం, తమ్మిశెట్టి సందీప్, కోశాధికారిగా కల్లూరి నగేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కన్నెకంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేయడమే కాక వ్యాపారస్థుల సమస్యల పరిష్కరించేదుకు కృషి చేస్తానన్నారు.

# మునుగోడు మండలానికి 17 లక్షల జెడ్‌పిటిసి నిధులు మంజూరు

ప్రజాపక్షం /మునుగోడు: జిల్లా ప్రజా పరిషత్ 15వ ఆర్థిక సంఘం 202425 సంవత్సరానికి సంబంధించిన జెడ్‌పిటిసి నిధులు మునుగోడు మండలానికి 17 లక్షలు మంజూరు అయ్యాయని జిల్లా సాంఘిక సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ మునుగోడు జెడ్‌పిటిసి నారబోయిన స్వరూప రాణి రవి తెలిపారు. మునుగోడు మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కోసం రూ.17 లక్షలు నిధులు మంజూరు కాగా మండలంలోని మునుగోడు,పులిపల్పుల,ఇప్పర్తి చల్మెడ,గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను చేపడుతున్నట్లు జెడ్‌పిటిసి నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజులు తెలిపారు.

# రాజకీయ కక్షసాధింపుకు పాల్పడుతున్న ఎమ్మెల్యే

ప్రజాపక్షం/చౌటుప్పల్: చౌటుప్పల్ సింగిల్ విండో పాలక వర్గాన్ని రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రద్దు చేసి,కమిటీ ఏర్పాటు చేశారని మాజీ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ఆరోపించారు. చౌటుప్పల్ సింగిల్ విండో పాలకవర్గం 2020 ఫిబ్రవరి 15న ఎన్నుకున్నారు. అప్పటి నుండి పాలకవర్గం జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించకుండా అలసత్వం చేసిందనే ప్రధాన కారణంతో డిసిఓ ప్రవీణ్ కుమార్ శనివారం పాలకవర్గాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వెంటనే ఆరు మందితో కమిటీని ఏర్పాటు చేసి చైర్మన్‌గా చెన్నగోని అంజయ్యను నియమిస్తూ మరో ఉత్తర్వు కాపీని విడుదల చేశారు.డిసిఓ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్‌ఎస్ కు చెందిన మాజీ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి తో పాటు డైరక్టర్లు దుబ్బాక శరత్ రెడ్డి, దొడ్డి శ్రీశైలం, దొడి బాలరాజు, పబ్బతి వెంకటయ్య, పానుగోత్ సూర,గుండెబోయిన రూపమ్మ లు ఆదివారం చౌటుప్పల్ సింగిల్ విండో కార్యాలయం ఏదుట



బిఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ధర్నా చేశారు. డిసిఓ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తు సింగిల్ విండోలను భ్రష్టు పట్టిస్తున్నారని నినదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి,వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, ఉప్పు కృష్ణ, గుండెబోయిన వెంకటేష్, అల్మాసిపేట కిష్టయ్య, సుర్వంటి రాంరెడ్డి, కొత్త పర్వతాలు, ఉడుగు మల్లేష్, తొర్పునూరి మల్లేష్, మల్లేశం, మున్నా, పాల్గొన్నారు.

# పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్‌గా: రమేష్

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: ది పోచంపల్లి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకమండలి నూతన అధ్యక్షుడిగా తడక రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసెంబ్లీ ఎన్నికలను తలపించే విధంగా 21న జరిగిన హోరాహోరీ ఎన్నికలలో 9 మంది డైరెక్టర్లకు గాను ఆయన ప్యానెల్ అభ్యర్థులు 6గురు తడక రమేష్ 1194, ఏలే హరిశంకర్ 711, భారత రాజేంద్రప్రసాద్ 682, రాపోలు వేణు 670,రిజర్వుడు ఎస్సీకొండమడుగు ఎల్ల స్వామి 1113,మహిళ రిజర్వుడు కర్నాటి భార్గవి 952 ఓట్లతో భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఆదివారం పట్టణంలోని కోపరేటివ్ బ్యాంక్ ఆఫీసులో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవాల్లో ప్రధాన ఎన్నికల అధికారి జి.శ్రీనివాస్ బ్యాంక్ సహకార సంఘం చట్టం ప్రకారం నియమాలన్నింటిని పూర్తి చేసి పక్కాగా ఎన్నిక ప్రక్రియను సజావుగా కొనసా



గించారు. ఎలాంటి పోటీ లేకుండా సింగిల్ నామినేషన్ తో చైర్మన్గా తడక రమేష్,వైస్ చైర్మన్ గా భారత రాజేంద్రప్రసాద్‌లు ఎన్నికైనట్లు ప్రకటించి అనంతరం వారికి అధికారిక పత్రాలను జారీ చేసి చైర్మన్,వైస్ చైర్మన్,డైరెక్టర్లుగా ఎన్నికైన వారిచే ప్రమాణ స్వీకారాలను చేయించారు. బ్యాంకు నూతన పాలక మండలిలో డైరెక్టర్లుగా గెలుపొందిన వారందరూ తమ గెలుపుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# నేడు అంగన్‌వాడీల ధర్నా జయప్రదం చేయండి...



ప్రజాపక్షం/దేవరకొండ: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా 24 రోజులు సమ్మె చేస్తే కాంగ్రెస్ పార్టీ అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనీఫెస్టోలో చేర్చిన విధంగా అంగన్‌వాడీలకు తక్షణమే రూ. 18వేలు వేతనం చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పదిలక్షలు, ఆయాలకు ఐదు లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు లక్ష, ఆయాలకు 50వేలు మాత్రమే చెల్లిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని అంగన్‌వాడీలపై పనిభారం తగ్గించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో జరిగే ధర్నాలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రామస్వామి కోరారు.

# కాంగ్రెస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలు జరిగాయని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ కేంద్ర కార్యాలయానికి తరలి వెళుతున్న యువజన కాంగ్రెస్ నాయకులను హైదరాబాద్‌లో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు యువజన నాయకులకు తోపులాట జరిగింది. అందులో యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్‌కు గాయాలయ్యాయి. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ నీట్ ఎగ్జామ్, కంటే రెండు రోజుల ముందే పేపర్ లీక్ కావడం జరిగిందని, లక్షల రూపాయలకు పేపర్ను



అమ్ముకున్నారన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర మంత్రులను భర్తరఫ్ చేయాలనీ పేపర్ లీకేజ్ దొంగలను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ముట్టడి కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పథకాలు సాధించిన ఆంబోజు అనీల్ కుమార్

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : రాచకొండ పరిధిలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో విధులు నిర్వహిస్తూ పాన్ ఇండియా నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో మూడు బంగారు పతకాలు హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్ సాధించారు. ఆదివారం నెరేడ్ మెట్‌లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో రాచకొండ కమీషనర్ తరుణ్ జోషి అనీల్ కుమార్‌ను అభినందించారు. వీటితో పాటు ఈ ఏడాది ఫిబ్రవరి 22 నుంచి 25 తేదీలలో థాయ్ లాండ్ దేశములో జరిగిన 28వ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2024 (ఏఎంఏ)లో 45 సంవత్సరముల విభాములో నాలుగు పత



కాలు (1 బంగారు పతకం, 3 కాంస్య పతకాలు) అనిల్ కుమార్ సాధించడం జరిగింది. అందులో 400 మీటర్ల పందెంలో ఒక బంగారు పతకం, 800 మీటర్లు, 1500 మీటర్లు, 5000 మీటర్ల పరుగుపందెంలో కాంస్య పతకాలు సాధించారు. సిఐ సిహెచ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# దేశ సమైక్యత కోసం యువత ముందుండాలి....



ప్రజాపక్షం/చౌటుప్పల్ : దేశ సమైక్యత కోసం యువత ముందుకు రావాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమనగోని శంకర్ అన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని బస్టాండ్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన వ్యక్తి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, బిజెపి సినియర్ నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు బిక్షమాచారి, ముత్యాల భూపాల్‌రెడ్డి, వనం ధనంజయ్య, కడారి అయిలయ్య, పర్నె శేఖర్‌రెడ్డి, కంచర్ల వెంకట్‌రెడ్డి, ఎర్ర గణేష్, బత్తుల జనార్ధన్, గట్టు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాశీ అన్నపూర్ణ పాల సంఘం చైర్మన్‌గా బండ మల్లేశ్



ప్రజాపక్షం/ఆలేరు : ఆలేరు మండలం రాఘవాపురం గ్రామ నర్సుల్‌మదర్ డైరీ కాశీ అన్నపూర్ణ చైర్మన్ గా బండ మల్లేశ్ ఎన్నికయ్యారు. వారికి గ్రామ మాజీ సర్పంచ్ బక్క రాంప్రసాద్, బిఆరెస్ పార్టీ యువజన విభాగం నాయకులు పరిదే సంతోష్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కరికె మల్లేశ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లూరి నర్సింహులు, గవ్వల సాయి, మల్లయ్య, కరికె మల్లేశ్, మేకల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



ప్రజాపక్షం/బొమ్మలరామారం: మండలంలోని సోలిపేట గ్రామంలో మాందల వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మృతురాలిది బీద కుటుంబం కావడంతో మాజీ ఉపసర్పంచ్ అనిరెడ్డి వెంకటరమణారెడ్డి మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీర్ల రవీందర్ యాదవ్, పూదూరి శంకరయ్య, మాందల రామకృష్ణ, రవీందర్, నరసింహ, మైసయ్య,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షను రద్దు చేయాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: నీట్‌లో జరిగిన అవకతవకల కారణంగా విద్యార్థులు నష్టపోయారని వెంటనే నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని పలు ఉపాధ్యాయ, యువజన, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించకపోవడంతో పేపర్ లీకేజ్ అయి లక్షలాది మంది విద్యార్థులు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. ఇప్పటికైనా పరీక్షను రద్దు చేసి పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు డి.గణేష్, శ్రీనివాస్‌చారి, రామయ్య, ముప్పా రామారావు, అంబటి నాగయ్య, వేణుగోపాల్ రెడ్డి, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పదోన్నతి అడక్వాసిలోను అన్యాయం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అడక్వాసి ప్రకారం పదోన్నతులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ సక్రమంగా అమలు చేయడం లేదని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో వివిధ సబ్జెక్టుల్లో ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చేటప్పుడు అడక్వాసి ప్రకారం పదోన్నతులు ఇవ్వాల్సి



ఉండగా కొన్ని సబ్జెక్టుల్లో అడక్వాసి ప్రకారం భర్తీ అయిందని జీరో చూపుతుండగా మరికొన్ని సబ్జెక్టుల్లో అడక్వాసి ప్రకారం పదోన్నతులు ఇవ్వడం లేదని ఆరోపించారు.

ఎస్సీలకు 15, ఎస్టీలకు పది శాతం ప్రకారం పదోన్నతుల్లో రిజర్వేషన్ అమలు చేయడం లేదన్నారు. ఈ విషయమై విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. అధికారులు పదోన్నతుల విషయమై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో మక్లానాయక్, సీతారాంనాయక్, శంకర్‌నాయక్, లక్ష్మీ రాయ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## వైశ్యులంతా కలిసికట్టుగా ఉండాలి



**ప్రజాపక్షం/ఆలేరు:** రాష్ట్రంలో వైశ్య సంఘం సభ్యులు కలిసికట్టుగా ఉండి పార్లమెంటులో శాసనసభలో ఎన్నిక అయ్యేంతవరకు కృషి చేయాలని ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని ప్రకాష్ గార్డెన్లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి వారు హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా, నారాయణ, స్వప్న, భాగ్యలక్ష్మి, మంజుల, రవికుమార్, సంతోష్, నరేష్, జిల్లా అధ్యక్షులు సరబు సంతోష్, నియోజకవర్గ ఇన్చార్జి వంగపల్లి ఆంజనేయస్వామి, జిల్లా అధ్యక్షురాలు సముద్రాల కల్పన, నాయకులు సముద్రాల కుమార్, పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్‌లలో కార్మికులు వసతులు కల్పించాలి...

**ప్రజాపక్షం/గుండాల:** వర్షాకాలం ప్రారంభం అయిన నేపథ్యంలో మండలంలోని అన్ని విద్యుత్ సబ్ స్టేషన్‌లలో పనిచేస్తున్నటువంటి విద్యుత్ కార్మికులకు రైన్ కోర్టులు, టార్చిలైట్లు, బూట్లతో పాటు ఇతన సౌకర్యాలు కల్పించాలని సిపిఐ మండ ల కార్యదర్శి అనంతులు రామచంద్రయ్య ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షా కాలం ప్రారంభం అయిన తరుణంలో విద్యుత్ కార్మికులు రాత్రి, పగలు తేడా లేకుండా పనిచేయాల్సి ఉంటుందని సబ్ స్టేషన్‌ల పరిధిలో వారికి ఎటువంటి ఇబ్బందులు ఉండకుండా చర్యలు తీసుకొని వారికి తగిన వసతులు కల్పించాలని ఆయన కోరారు.

## ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోనేటి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నల్లగొండ జిల్లాకు చెందిన కోనేటి నరసింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పూలే, అంబేద్కర్ ఆలోచనలకు అనుకూలంగా ఆదివారం హైదరాబాదులో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కార్యవర్గం విస్తృత సమావేశం జరిగింది. సమావేశం అనంతరం కోనేటి నరసింహను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన తన జాతి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీర్లా ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/ఆలేరు** :ప్రజా సేవలో ముందుండి ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పలువురు పేద ప్రజలను ఆదుకుంటూ ఉన్నటువంటి బీసీ కురుమ సామాజిక వర్గానికి చెందిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని ఆలేరు కురువ సంఘం మండల అధ్యక్షుడు బండ పర్వతాలు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు జన్ని బిక్షపతి, బండి నాగరాజు, వీరమల్లు, ప్రధాన కార్యదర్శి జూకంటి రమేష్, సలహాదా




రులు పిక్క శ్రీనివాస్, మంగ నర్సింహులు, కూల నర్సింహులు, గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి తల్లి మృతికి ఎమ్మెల్యే ఘన నివాళి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నరసింహ రెడ్డి తల్లి ప్రమీల చికిత్స పొందుతూ శనివారం ఉదయం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మృతురాలి నివాసానికి వచ్చి పార్థివదేహాన్ని సందర్శించి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాగా ఆదివారం రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకేటి అన్వేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముదిరెడ్డి యాదిరెడ్డి,పన్నాల మహేందర్ రెడ్డి,అలాగే పలు రాజకీయ పార్టీల ప్రముఖులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆత్మ శాంతి చేకూరాలని



ప్రార్థించారు. డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవ రెడ్డి, రామ మధుసూదన్ రెడ్డి, మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ వేణు గోపాల్ రెడ్డి, గునిగంటి రమేష్ గౌడ్, సుర్కంటి రంగారెడ్డి, రావుల జంగయ్య, తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆయన వెంట ఉన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుంటే యుద్ధమే

**ప్రజాపక్షం/వలిగొండ:** వలిగొండ బీసీ ఆఫీసులో వివిధ బీసీకుల సంఘాలతో కలిసి సమావేశం నిర్వహించారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్ల గొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వక పోతే రాష్ట్రంలో యుద్ధమే జరుగుద్దన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవే



శపెట్టి, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే కులగణన విధివిధానాల కోసం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. ఏది ఏమైనా..కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ ముదిరాజ్,మనీల్,గొలుసుల మధు,వెంకట్ గౌడ్, సురేష్, అంజయ్య పాల్గొన్నారు.

## తక్షణమే కల్వర్టుకు రక్షణ గోడ నిర్మించాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** నేరేడుచర్ల నర్సయ్యగూడెం గ్రామానికి మధ్యన ఉన్న కల్వర్టుకు రక్షణగోడ తక్షణమే నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు.ఆదివారం పట్టణంలో ప్రమాదకర పరిస్థితిలో ఉన్న రక్షణగోడ లేని కల్వర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వర్టుకు వాల్, ఎలాంటి ప్రమాద సూచికలు లేకపోవడం వలన వాహన దారులకు ప్రమాదం పొంచి ఉన్నదన్నారు.గతంలో అనేక సందర్భాల్లో ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకవచ్చినప్పటికి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ప్రజల విలువైన ప్రాణాలు పోక



ముందే సంబంధిత అధికారులు కల్వర్టులకు ఇరువైపుల రక్షణ గోడలు నిర్మించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ) చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ కొమ్రాజు వెంకట్, లక్ష్మయ్య ఉన్నారు.

## టీ పాయింట్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఐలయ్య

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు పట్టణంలో కేఫ్ గోల్డెన్ జూబ్లీ టీ పాయింట్‌ని ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం



ప్రారంభించారు. ఈ సందర్భంగా టీ పాయింట్ నిర్వాహకులు బింగి భాను ప్రసాద్ లక్కాకుల ప్రభాకర్ ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు ఎజాస్, కౌన్సిలర్ సునీత శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బీజాన భాస్కర్, పోరిల్లా సతీష్, వల్లపు ఉప్పలయ్య, పిక్క శ్రీనివాస్, టింకు, బబ్లు, మై బోద్దిన్ బాబా, హరీష్, సందీప్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్లమెంటేరియన్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ప్రముఖ పార్లమెంటేరియన్, జాతీయవాది, భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బైరు వెంకటేష్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, జలాల్పూర్ బూత్ అధ్యక్షులు పాలకుర్ల నవీన్, సీనియర్ నాయకులు బైరు సుదర్శన్, కార్యదర్శులు కప్పల చంద్రకాంత్, కొయ్యడ సాగర్, జంగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నివాళి అర్పించిన బిజెపి నాయకులు




**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు బిజెపి మండల పార్టీ ఆఫీస్‌లో వారి యొక్క చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. చాడ శ్రీధర్ రెడ్డి 30 వర్ధంతిని స్మరించుకుంటూ వారి యొక్క చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజ్ కాశినాధ్, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి బండారు సత్యనారాయణ, ఎస్సి మోర్చ మండల ప్రధాన కార్యదర్శి మధు, బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, శెట్టిపల్లి కుమార్, సీనియర్ నాయకులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం చైర్మన్‌గా మరియమ్మ

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండలంలోని పల్లెర్ల పాల సంఘు నూతన అధ్యక్షురాలిగా వస్తూపుల మరియమ్మ ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు. నూతన డైరెక్టర్‌లుగా సొలిపురం సువర్ణ, నాయిని రమ ఏకగ్రీవంగా ఎన్నిక



య్యారు. ఈ కార్యక్రమములో డైరెక్టర్‌లు సోలిపురం అచ్చమ్మ, సోలిపురం అంజమ్మ,పెసరికాయల జయమ్మ,నాయిని పుష్ప,వంటిపేంటి అంజమ్మ,వంటిపెంటి లక్షమమ్మ,అంబోజు ఆండాలు,బొల్లెపల్లి మహేశ్వరి,వేతన కార్యదర్శి పాలగాని పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్

**ప్రజాపక్షం/నాంపల్లి:** వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఒకే దఫాలో రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగిన మంత్రి వర్గ సమావేశంలో నిర్ణ యించడంతో మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు రేవల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ర్యాలీ నిర్వ హించి మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి నాయకులు బట్టు జగన్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఈ రుణమాఫీ 12/12/2018 నుండి



9/12/2023 లోపు తీసుకున్న రుణాలకు వర్తింపు ఉంటుందని ఆగస్టు 15లోపు రుణమాఫీ ప్రక్రియ పూర్తిచేస్తుందని అన్నారు. సర్కారు రుణమాఫీ నిర్ణ యంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతలు హర్షాతిరేఖలు తెలియజేస్తున్నారని ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ పక్షాన రాష్ట్ర మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాంపల్లి ఓబిసి అధ్య క్షులు బట్టుశ్రీను, మాజీ సర్పంచ్ కోనేరెడ్డి వెంకటయ్య, గ్రామశాఖ బట్టు శ్రీశైలం, సినియర్ నాయకులు చంద్రారెడ్డి, లింగారెడ్డి, రాములు, కొండల్, చంద్రయ్య, శ్రీను, సాయిలు, రాములు, ఇద్దయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి

**ప్రజాపక్షం/కోదాడ:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఒకే దఫా రూ.31వేల కోట్ల రూపా యల రుణమాఫీకి అమలుకు నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిలిచిం దని కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పిఏసిఎస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు.పిఏసిఎస్ పరిధిలో ప్రభుత్వ నిర్ణయించిన రుణ మాఫీ కటాఫ్ డేట్ డిశంబర్ 9 2023 నాటికి 2,381 మంది రుణగ్రహీతలకు 11 కోట్ల రూపాయల రుణ మాఫీ జరుగుతుందని తెలిపారు. ఇంత భారీ మొత్తంలో రైతు రుణమాఫీ చేయడం చరిత్రలో రికార్డు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 47 లక్షల మంది రైతులు ప్రభుత్వ నిర్ణయంతో లబ్ధి పొందనున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గా నికి రైతాంగం రుణపడి ఉంటుందన్నారు.

## ఆర్‌ఎంపి, పిఎంపి సంఘం వైద్యుల సమావేశం

**ప్రజాపక్షం/చింతలపాలెం:** మండల కేంద్రంలో ఆర్ ఎంపి, పిఎంపి సంఘం వైద్యుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌ఎంపి,పిఎంపిల వైద్యుల సంఘం అధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్‌ఎంపి,పిఎంపి వైద్యులపై జరుగు తున్న దాడులను ఆయన ఖండించారు. జూనియర్ డాక్టర్లు చెప్పిన మాటలకు అనుగుణంగా ప్రభుత్వం మాపై దాడులు చేసి కేసులు పెట్టడం జరుగుతుంద న్నారు. ఎవరైనా తప్పు చేస్తే వాళ్లవారికే పరిమితం కావాలని అమాయకులైన ఆర్‌ఎంపి వైద్యులపై కేసులు పెట్టడం మంచిపద్ధతి కాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్‌ఎంపి, పిఎంపిలకు ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసిన విధంగా కోచింగ్ ఇచ్చి సర్టిఫి కెట్లు ఇవ్వాలని కోరారు. ఆర్‌ఎంపిలు క్రమశిక్షణతో ఉండి సమస్యలను ఎదుర్కోవడానికి కలసికట్టుగా ముందుకు రావాలని ఆయన కోరారు. సమావేశంలో ఆర్‌ఎంపి, పిఎంపి వైద్యులు పాల్గొన్నారు.

## దామన్న మీ మేలు ఎన్నటికీ మరువను అన్నా

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** దామన్న మీ మేలు ఎన్నటికి మరువను అన్నా అంటూ నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్న అన్నారు. తన గెలుపులో కీలకంగా కృషి చేసిన మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఆయన తనయుడు, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వో త్తంరెడ్డిలను ఆదివారం సూర్యాపేటలో మర్యాదపూర్వ కంగా కలిశారు. అనంతరం దామోదర్‌రెడ్డి కూడా నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్నను సన్మానించారు. ఇరువురు ఆత్మీయ అలింగనం చేసుకు న్నారు. నీ తమ్ముడిగా నీ వెంట నడుస్తానని నియోజక వర్గ అభివృద్ధిలో తన పాత్ర ఉంటుందని చెప్పారు.

## నామమాత్రం ఫీజుతో అనుమతులు

**ప్రజాపక్షం/భువనగిరి :** యాదాద్రి భువ నగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మర్యాల గ్రామంలో మట్టి మాఫియా విజృంభించింది. నామమాత్రపు ఫీజులు చెల్లించి పరిమిత కాలం అనుమతులు పొంది వేలాది టన్నుల మట్టిని అక్ర మంగా తరలించి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నా సంబంధిత మైనింగ్ మినరల్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో నిద్ర నటిస్తున్నారు. మైనింగ్ మినరల్ శాఖ అధికారుల పర్యవేక్షణలో కొనసాగా ల్సిన మట్టి తవ్వకాలు తరలింపుకు అధికారుల పర్య వేక్షణ కరువైంది. 60 వేల రూపాయలు నామ మాత్రం ఫీజు చెల్లించి వారం రోజులపాటు 3000 మెట్రిక్ టన్నుల రెండు హెక్టార్లలో మట్టి తరలింపుకు అనుమతి పొందారు. అట్టి అనుమతి పత్రంలో నిబం ధనలు స్పష్టంగా లేకుండా అధికారులు అనుమతి పత్రాన్ని జారీ చేశారు. ఇది ఆసరాగా తీసుకున్న అక్ర మార్కులు యదేచ్ఛగా మట్టి తరలింపును నిర్దిష్టంగా రికార్డు చేయకుండా ఇష్టానుసారంగా మట్టి తరలిం పుకు పాల్పడుతున్నారని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ మట్టి తరలింపు మైనింగ్ మిన రల్ శాఖ అధికారుల పర్యవేక్షణలో కొనసాగాల్సి ఉండగా ఎక్కడా అధికారులు కనిపించడం లేదు.



మట్టిని తరలిస్తున్న వాహనాల నెంబర్లు, సమయం నిర్దిష్టంగా రికార్డు చేయాల్సిన అధికారులు ఇదేమీ పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు అడ్డూ దుపూ లేకుండా మట్టిని తరలిస్తున్నారు. మూడు భారీ హిటాచీలు, 25 మెట్రిక్ టన్నులు కెపాసిటీ గల టిప్పర్లతో కోట్ల రూపాయల విలువచేసే మట్టిని తరలి స్తుండగా ఇదేమిటని ప్రశ్నించిన ప్రజలను మాకు ప్రభుత్వం అనుమతి ఉంది అడ్డుకుంటే ఊరుకునేది లేదని బెదిరిస్తున్నారు. ఈ విషయమై సంబంధిత మైనింగ్ మినరల్ శాఖ అధికారికి ఫోన్ చేసి వివ రాలు తెలుసుకునేందుకు ప్రజాపక్షం విలేకరి ప్రయ త్నిస్తే ఆయన జవాబు ఇవ్వలేదు. ఇప్పటికైనా అధికా రులు మేల్కొని మట్టి మాఫియా ఆగడాలను అరికట్టా లని మర్యాల, పరిసర గ్రామాల ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

## కిడ్నాప్ కేసులో నిందితుడు అరెస్ట్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలో కిడ్నాప్‌కు గురైన బధిర మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో చాకచ క్యంగా వ్యవహరించి 48గంటల్లో కేసును ఛేదించి నిందితున్ని అరెస్ట్ చేసి బాలికను తల్లిదండ్రుల చెంతకు సురక్షితంగా చేర్చిన వన్‌టౌన్ పోలీసులు అందరిచేత శభాష్ అనిపించుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని రామ్‌నగర్ ప్రాంతానికి చెందిన 16 సంవత్సరాల బధిర బాలికను సమీపం లోని ఓ ప్లాంట్‌లో పనిచేస్తున్న వలస కూలీ అయిన యువకుడు మాయమాటలతో మభ్యపెట్టి ఈనెల 19న రాత్రి బాలికను కిడ్నాప్ చేసి తీసుకెళ్లాడు. బాలిక తల్లిదండ్రులు వన్‌టౌన్ పోలీసులను ఆశ్ర యించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిం చిన పోలీసులు సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సీసీ టీవీ ఫుటేజ్ దృశ్యాలు, మొబైల్ సిగ్నల్స్ ఆధారంగా బాలిక ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం వద్ద ఉన్నట్లు కనుగొ న్నారు. ప్రత్యేక పోలీసు బృందం వెంటనే అక్కడికి చేరుకొని నిందితుడిని, బాలికను అదుపులోకి తీసుకు న్నారు. బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్ప గించి నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. తమ ఫిర్యాదుపై వెంటనే స్పందించి అమాయకురాలైన తమ బధిర కుమార్తెను క్షేమంగా ఇంటికి చేర్చిన వన్‌టౌన్ పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కేసును చాకచక్యంగా ఛేదిం చిన వన్‌టౌన్ సీఐ సుధాకర్, ఎస్‌ఐలు శ్రీనునాయక్, రవికుమార్, సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రశంసిం చారు.

## భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యజమాన్యం పాటించాలి

**ప్రజాపక్షం/అనంతగిరి:** భూసార పరీక్షల ఆధా రంగా ఎరువుల యజమాన్యం పాటించాలని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపయ్య తెలి పారు.ఇటీవల అనంతగిరి,గోండ్రియాల, కొత్తగూడెం గ్రామాలలో పలువురు రైతుల వ్యవసాయ పొలాలలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి నమూనాలు సేక రించి గడ్డిపల్లి కెవికె సహకారంతో మట్టి పరీక్షలు చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతు లకు భూసార ఆరోగ్య కార్డులను ఆదివారం పంపిణీ చేసి రైతులతో మాట్లాడారు. ప్రస్తుత వానాకాలం సీజ న్‌లో భూసారం పెరగాలంటే పచ్చిరొట్టలు సాగు చేసుకోవాలని, చెరువుమట్టి తోలుకోవాలని, పశువుల పెంట కూడా ఉపయోగించాలన్నారు. దీంతో



భూసారం పెరగడంతో పాటు నాణ్యమైన పంట దిగు బడి వస్తుందన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్య మని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమన్నారు. కార్య క్రమంలో రైతులు నెల్లూరి వెంకటప్పయ్య, గుడిమెట్ల శ్రీనివాసరావు, వాడకొప్పుల గురుస్వామి పాల్గొ న్నారు.

## అడ్మిషన్ల పేరుతో వేలల్లో వసూళ్లు

(మొదటి పేజీ తరువాయి)

యాజమాన్యం తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుపోతున్న పట్టించుకున్న నాధుడే లేదు. ఇది ఇలా ఉంటే 55 మంది విద్యార్థులు దాటితే 2,3 సెక్షన్ కోసం విద్యాశాఖ నుండి తప్పనిగా అనుమతులు తీసుకోవాల్సి ఉంది. సెక్షన్‌కు 45 మంది విద్యార్థులకు విద్యబోధన చేయాల్సి ఉంది. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్యాశాఖకు కొంత మొత్తాన్ని చెల్లించడంతో పాటు అన్ని వసతులు విద్యార్థులకు కల్పించాలి. ఇలాంటివి ఏవి పట్టించుకోకుండానే అదనపు సెక్షన్లు నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**పట్టించుకోని అధికారులు**

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల దోపిడి కళ్ల ముందే కనపడు తున్నా సంబంధిత విద్యాశాఖ అధికారులు పట్టిపట్టనట్లుగా వ్యవహ రిస్తున్నారు. పాఠశాలల యాజమాన్యాలు ఏ రాజకీయ పార్టీ అధికా రంలో ఉంటే ఆ పార్టీ నేతలకు అంటకాగుతూ అధికారులు అడిగి నంత ఇస్తూ ధనార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలను నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇచ్చే మామూళ్లతోనే వారి విద్యా సంస్థల వైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి వీరి దోపిడికి అట్టుకట్ట ప్రజలు కోరుతు న్నారు.

## సినీ నటుడు హీరో సుమన్ తల్వార్‌కి ఘన స్వాగతం పలికిన టైగర్ పురం సంతోష్ కుమార్



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మండల కేంద్రంలో ఓ రియల్ ఎస్టేట్ నూతన వెంచర్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన సినీ నటుడు హీరో సుమన్ తల్వార్ కు ఆయన అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ ఘన స్వాగతం పలి కారు.ఆయనకు శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందజే శారు.ఈ సందర్భంగా సినీ నటుడు సుమన్ తల్వార్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో నార్కట్ పల్లి మండలం మరింత అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంల్లో పిట్టల విజయ కర్,జిల్లా మహేష్,ఐకరం జానీ,ముద్దం నరసింహ గౌడ్,దేశగని వెంకటేశ్వర్లు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న మండలంలోని ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మాలమహానాడు పట్టణ ఉపాధ్య క్షులు గంట సందీప్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో వివిధ రకాల ఫీజులతో పాటు స్కూల్ బస్ చార్జీలు, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకా లకు అధిక రేట్లు ముద్రించి దోపిడికి పాల్పడుతున్నారని ఆరోపిం చారు. ప్రైవేట్ పాఠశాల్లో అర్హులైన ఉపాధ్యాయులను నియమించ కుండా పదవ తరగతి, ఇంటర్ పాసైన వారితో బోధన చేయిస్తున్నా రని చెప్పారు. విద్యాశాఖ అధికారులు ఇలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నివాళి అర్పించిన బిజెపి నాయకులు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు బిజెపి మండల పార్టీ ఆఫీస్‌లో వారి యొక్క చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. చాడ శ్రీధర్ రెడ్డి 30 వర్ధంతిని స్మరించుకుంటూ వారి యొక్క చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజ్ కాశీనాథ్, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి బందారు సత్యనారాయణ, ఎస్సీ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి మధు, బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, శెట్టి పల్లి కుమార్, సీనియర్ నాయకులు స్వామి తదితరులు పాల్గొన్నారు.